ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 07.10.2026 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ 25 ఏండ్ల ప్రజాసేవను పురస్కరించుకుని సేవా జ్యోతి పేరిట నగరంలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ర్యాలీలో పాల్గొన్నారు.

2. దేశ ప్రజలే తన కుటుంబంగా భావిస్తూ శ్రమిస్తున్న ప్రధాని మోదీకి స్వార్థ ప్రయోజనాలు లేవని కరీంనగర్ సేవా జ్యోతి కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.

3. దూరవిద్య ద్వారా లక్షలాది మందికి విద్యావకాశాలు అందిస్తున్న డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఓపెన్ విశ్వ విద్యాలయ సేవలను గవర్నర్ అభినందించారు.

4. ఎర్రవల్లిలోని 45 ఎకరాల భూమిలో తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబాల కోసం ప్రత్యేక కాలనీ నిర్మించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

**సేవా జ్యోతి యాత్ర**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజా ప్రతినిధిగా 25 ఏండ్ల నిరంతర ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా ఖైరతాబాద్‌లో ‘సేవా జ్యోతి యాత్ర ’ పేరుతో భారీ బైక్ ర్యాలీ , ‘వికసిత్ భారత్ సంకల్ప సభ’ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి , బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు , తదితర ముఖ్య నేతలు పాల్గొన్నారు. సభా వేదికపై ‘సేవా జ్యోతి ’ని ప్రతిష్ఠించి మోదీ వర్చువల్ సందేశాన్ని వీక్షించిన అనంతరం , 2047 నాటికి

'వికసిత్ భారత్' సాధన కోసం నాయకులు, కార్యకర్తలతో కలిసి కిషన్ రెడ్డి సామూహిక ప్రతిజ్ఞ చేయించారు.

పిటిసి, హైదరాబాద్

**బండి సంజయ్**

దేశ సంక్షేమమే ధ్యేయంగా, ప్రతి పేదింట్లో వెలుగులు నింపేందుకు శ్రమిస్తున్న ప్రధాని మోదీకి సొంత కుటుంబం లేదా స్వార్థ ప్రయోజనాలు లేవని , దేశ ప్రజలే ఆయన కుటుంబమని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన సేవా జ్యోతి కార్యక్రమం కేంద్ర మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. అనంతరం సంజయ్ మీడియాతో మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల సుదీర్ఘ ప్రజాసేవను , 'వికసిత్ భారత్ 2047' సాధన కోసం ఆయన పడుతున్న శ్రమను కొనియాడారు. మోదీ నాయకత్వంలో భారత్ సాధిస్తున్న ప్రగతిని ప్రజలంతా గుర్తించాలని, ఆయన ఆయురారోగ్యాలతో సుదీర్ఘకాలం దేశానికి సేవలందించాలని ఆకాంక్షిస్తూ ఈ సేవా జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.

పిటిసి, కరీంనగర్

**సేవా జ్యోతి యాత్ర - నల్లగొండ**

ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవను పురస్కరించుకుని నల్లగొండ జిల్లా కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సేవా జ్యోతి యాత్ర , వికసిత్ భారత్ సంకల్ప సభ నిర్వహించారు. క్లాక్ టవర్ సెంటర్‌లో మోదీ ప్రసంగాన్ని ఎల్ఈడీ తెరలపై ప్రదర్శించారు. మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అగ్రగామిగా ముందుకు సాగుతోందని నాయకులు కొనియాడారు.

పిటిసి, నల్గొండ

**జన సేవ ద్వారా దేశ సేవ వాయిస్ కాస్ట్**

ప్రధాని నరేంద్ర మోదీ 'జన సేవ ద్వారా దేశ సేవ ' అనే మంత్రంతో 25 ఏళ్ల ప్రజాసేవను పూర్తి చేసుకుని, నిరంతర సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. సేవా , సుపరిపాలనల మార్గదర్శకత్వంలో కేంద్ర ప్రభుత్వం 2047 నాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు నిరంతరం కృషి చేస్తోంది. సమ్మిళిత అభివృద్ధి, సామాజిక సాధికారత ద్వారా ఈ నిబద్ధత ప్రజల

జీవితాల్లో ఆశించిన మార్పును తీసుకొస్తోంది. ఈ ప్రత్యేక కథనంలో ప్రధాని మోదీ విజన్ ఏ విధంగా ఆచరణలోకి వచ్చిందో తెలుసుకొందాం.

**Voice**

అయోధ్యలో శ్రీరామ మందిర నిర్మాణం కోట్లాది భారతీయుల చిరకాల స్వప్నం. ఆ కల సాకారం కావడం ప్రతి భారతీయుడికి గర్వకారణం. రామమందిరం కేవలం ఒక ఆలయం మాత్రమే కాదు ... మన దేశ ఆధ్యాత్మిక , సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక. శ్రీరాముడి ఆదర్శాలు, ధర్మబద్ధమైన జీవనం , సేవాభావం నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకం. అయోధ్యలో నిర్మితమైన భవ్య రామమందిరం దేశ ప్రజల విశ్వాసానికి , ఐక్యతకు ప్రతీకగా నిలుస్తోంది. ఈ చారిత్రక ఘట్టం పట్ల జగిత్యాల జిల్లా కు చెందిన రంగు లక్ష్మీనరహరి తమ అభిప్రాయాన్ని ఆకాశవాణితో పంచుకున్నారు.

బైట్ ... రంగు లక్ష్మీనరహరి

పిటిసి, జగిత్యాల

**సీఎం ఢిల్లీ పర్యటన**

తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. సీఎం రేవంత్‌రెడ్డి తో పాటు సీనియర్ నాయకుడు
వి. హనుమంతరావు, రోహిన్ రెడ్డి కూడా హస్తిన పర్యటనకు వెళ్లిన వారిలో ఉన్నారు.

డెస్క్

**వివేక్ వెంకటస్వామి**

ఆర్టీసీ కార్మికుల హక్కులు , సంక్షేమం, ఉద్యోగ భద్రతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని కార్మిక, ఉపాధి, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆర్టీసీ కార్మికులతో సమావేశం అయిన మంత్రి మాట్లాడుతూ ... ఆర్టీసీ ఎన్నికల్లో కాంగ్రెస్–INTUC–TWU కూటమి అభ్యర్థులకు బాణం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన కార్మికులను కోరారు. కూటమి విజయం సాధిస్తే ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియను

చేపడతామని మంత్రి హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు పెండింగ్ డీఏలను మంజూరు చేసిందని, కార్మికుల సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులోనూ కృషి చేస్తామని తెలిపారు.

బైట్ ... వివేక్ వెంకటస్వామి

పిటిసి, మంచిర్యాల

**పొన్నం ప్రభాకర్**

కరీంనగర్ జిల్లా హుస్నాబాద్లోని ముదిమాణిక్యంలో నిర్వహించిన "పల్లె పల్లెకు పొన్నం అన్న - పల్లె పల్లెలో ప్రజా పాలన" కార్యక్రమంలో రవాణా , బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య , పశు వైద్య శిబిరాలను పరిశీలించిన అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. విద్యుత్ , రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ఉచిత విద్యుత్ , గ్యాస్ సబ్సిడీ , రుణమాఫీ వంటి సంక్షేమ పథకాల అమలును ఆయన సమీక్షించారు. గ్రామ సమస్యల పరిష్కారానికి అధికారులను ఆదేశించిన మంత్రి , మహిళల ఆర్థిక సాధికారత , రైతుల సంక్షేమం, మెరుగైన విద్య వైద్యం అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.

పిటిసి, కరీంనగర్

**బోధన్ ఎమ్మెల్యే**

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ సలహాదారు , బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లా మానాలలో ప్రజాప్రతినిధులతో కలిసి రూ.14.20 కోట్ల రహదారుల పనులకు శంకుస్థాపన చేశారు. ఎత్తిపోతల ద్వారా మానాలకు తాగు , సాగునీరు అందిస్తామని , పోడు పట్టాల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**మంత్రి వివేక్**

నూతన బొగ్గు గనులు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో 31 లక్షలతో నిర్మించే

రహదారి నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సింగరేణి 70 మిలియన్ టన్నుల లక్ష్యం నుంచి 100 మిలియన్ టన్నులకు చేరుకోవాలంటే నూతన గనుల ఏర్పాటు అవసరం ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అనాలోచిత నిర్ణయాలతో నూతన గనులు తీసుకురాలేదన్నారు.

పిటిసి, మంచిర్యాల

**గవర్నర్ శివప్రతాప్**

హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ లోని డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ 27వ స్నాతకోత్సవ కార్యక్రమం ఘనంగా జరుగుతుంది. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా గవర్నర్ శివప్రతాప్ శుక్లా హాజరయ్యారు. విశ్వవిద్యాలయం తరఫున కళలు , సాంస్కృతిక రంగానికి విశేష సేవలు అందించిన ప్రముఖ దర్శకుడు , నిర్మాత బి. నరసింగరావుకు గౌరవ డాక్టరేట్‌ను గవర్నర్ చేతుల మీదుగా ప్రదానం చేశారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి సమాజ శ్రేయస్సుకు, దేశాభివృద్ధికి తమవంతు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. దూరవిద్య ద్వారా లక్షలాది మందికి విద్యావకాశాలు కల్పిస్తున్న విశ్వవిద్యాలయ సేవలను గవర్నర్ అభినందించారు.

డెస్క్

**రేవంత్ రెడ్డి**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని సర్వే నంబర్ 325లో వ్యత్యాసం ఉన్న 45 ఎకరాల భూమి గుర్తింపునకు వెంటనే సర్వే నోటిఫికేషన్ విడుదల చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఆ సర్వేలో తేలే భూమిలో తెలంగాణ ఉద్యమ అమరవీరుల కుటుంబాల కోసం ప్రత్యేక కాలనీని నిర్మించి , వచ్చే జూన్ 2 నాటికి పూర్తి చేయాలని సూచించారు. మిగిలిన భూమిని అర్హులైన రైతులకు పంపిణీ చేయాలన్నారు. అలాగే వెలికట్టలో ఎడ్యుకేషన్ హబ్ ఏర్పాటు చేయాలని , మల్లన్న సాగర్ నీటిని అక్రమంగా వినియోగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సమీక్షా సమావేశంలో సీఎం స్పష్టం చేశారు.

డెస్క్